క్లుప్తంగా

హౌసింగ్ సిబ్బంది రక్తదానం



రక్తదానం చేస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం కల్చరల్: మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జయంతి, ఇంజినీర్స్ డే పురస్కరించు కొని ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు, హౌసింగ్ సిబ్బంది, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్విజ్ పోటీలు



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓలు

జి.సిగడాం: మండల స్థాయి క్విజ్ పోటీల్లో కొత్తపెంట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. శుక్రవారం జరిగిన ఈ పోటీల్లో 20 జట్లు పాల్గొన్నాయి. విజేతలను ఎంఈవోలు అరసాడ రవి, ముళ్ల శ్రీనివాసరావు, ఉపాధ్యా యులు దుంగ వీరయ్య, పాగిరి పండు అప్పల నాయుడు, బాలి అప్పలరాజు, చిట్టిబాబు, వెం కటేష్ అభినందించారు.

పరిసరాల శుభ్రత పాటించాలి



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: వప్పంగి గ్రామంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహిం చారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా ప్రాణాంతక వ్యాధు లైన డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, ఫైలే రియా వంటి వ్యాధులకు కారణమైన దోమల వృద్ధిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త లను సిబ్బంది గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

శ్రీకాకుళం రూరల్: సింగుపురంలోని నీలం జ్యూట్ మిల్లులో సంకల్ప్ హెల్త్ ఎంపవర్‌మెం ట్ వెల్ఫేర్‌పై చట్టాలపై జిల్లా మహిళా, శిశు సం క్షేమశాఖ వన్‌స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కల్పించారు. పోక్సో, వరకట్న వేధింపులు, గృహ హింస తదితర కేసులను వివరించారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది హిమబిందు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రమ్‌సీడర్ విధానం లాభదాయకం



రైతులకు అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఎచ్చెర్ల: ధర్మవరంలోని రైతు సేవా కేంద్రంలో కింజరాపు ఎర్రన్నాయుడు కళాశాల విస్తరణా విభాగం ఆధ్వర్యంలో వరిలో కలుపు నివారణ పద్ధతులు, డ్రమ్‌సీడర్ వాడకం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. డ్రం సీడర్ వల్ల కూలీల సమస్య తగ్గుతుందన్నారు. పంట కాలం తగ్గించుకుని నీటిని ఆదా చేసుకోవచ్చ న్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఆగ్రో విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ రవి తేజ, వీణ సత్యావాణి, చాందిని, కె.శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

14 పశువులు పట్టివేత

రణస్థలం: రణస్థలం జాతీయ రహదారిపై శ్రీకాకుళం వైపు నుంచి విశాఖపట్నం వైపు వెళు తున్న రెండు బొలెరో వ్యాన్లను టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అర్ధరాత్రి అడ్డుకు న్నారు. అందులో అక్రమంగా తరలిస్తున్న 14 పశువులను పట్టుకుని గోశాలకు తరలించారు. సంబంధిత నిర్వాహకులపై జె.ఆర్.పురం ఎస్సై ఎస్.చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఎవరొస్తున్నారో.. ఎందుకొస్తున్నారో!



అసంపూర్తిగా ఉన్న టిడ్కో భవనాలు

- అసాంఘిక కార్యకలాపాలకు వేదికగా టిడ్కో ఇళ్లు
- అసంపూర్తిగా ఉన్న గదుల్లోకి ప్రవేశం
- కొరవడుతున్న పర్యవేక్షణ



పనులు పూర్తికాని గదులు

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పాత్రునివ లసలో నిర్మించిన టిడ్కో ఇళ్లలో కొన్ని అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇప్పుడవే అసాంఘిక కార్యకలా పాలకు నిలయంగా మారుతున్నాయి. మద్యం, గం జాయి నుంచి దొంగతనం వరకూ అన్ని రకాల పనులకు ఈ ఇళ్లనే వేదికగా మార్చుకుంటున్నారు. ముఖ్యంగా రాత్రివేళ ఎక్కడెక్కడి నుంచో వచ్చి అసాంఘిక పనులకు పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో గంజాయి బ్యాచ్‌లు టిడ్కో ఇళ్లను హబ్‌గా చేసుకుని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సమా చారం. ఈ విషయం శ్రీకాకుళం రూరల్ పోలీ సులకు తెలియడంతో వారిని పట్టుకునేందుకు కొద్ది రోజులు క్రితం జల్లెడ పట్టినట్లు తెలిసింది. టిడ్కో కాలనీల్లో నివాసం ఉన్నవారు సైతం కొందరు అనుమానితులు వచ్చి పోతున్నారని, వారు జిల్లాకు చెందిన వారు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన వారు అయి ఉంటారని, వీరిపై ప్రత్యేక నిఘా పెట్టాలని పాత్రునివలస గ్రామానికి చెందిన పలు వురు కొద్ది రోజులు క్రితం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అసాంఘిక పనులు ఆగడం లేదు. పలు భవనాలు అసం పూర్తిగా వదిలేశారు. వాటిలోకి ఎవరు ఎందుకు వెళ్తున్నారో అడిగే వారే కరువయ్యారు. అందుకే అపరిచితులు వచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు న్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పోలీ సులు స్పందించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, అసంపూర్తి భవనాల నిర్మాణం పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

గస్తీ ఏర్పాటు చేయాలి



పాత్రునివలస టిడ్కో కాల నీల్లో ప్రత్యేకంగా గస్తీ ఏర్పాటు చేయాలి. ఇక్కడ సదూర ప్రాంతాలకు చెందిన చాలామంది నివాసం ఉంటు న్నారు. వారిపైనా ప్రత్యేక నిఘా పెట్టాలి. ఎక్కడి నుంచి వస్తున్నారు, ఏం చేస్తున్నారు తెలుసుకున్న తరువాతే అటువంటి వారికి అద్దెకు ఇల్లు ఇవ్వాలి. – సాయి, స్థానికుడు

కట్టడి చేయాలి..



కొత్తవ్యక్తులు చాలామంది వస్తూ పోతుంటారు. అటు వంటి వారిని ఎలా గుర్తిం చాలో తెలియడం లేదు. టిడ్కో కాలనీల్లో అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి. అలా చేస్తే గంజాయి బ్యాచ్, రౌడీమూకలకు చాలా వరకూ కట్టడి చేయవచ్చు.

– రాజు, పాత్రునివలస

భవనాలను పూర్తి చేస్తాం

పాత్రునివలసలో అసంపూర్తిగా ఉన్న 624 భవ నాలను మార్చిలోగా పూర్తి చేస్తాం. వాటిని అర్హత గల లబ్ధిదారులకు అందజేస్తాం. ఇదే విషయాన్ని టిడ్కో ఉన్నతాధికారులతో చర్చిం చాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

– బి.వి.డి.ప్రసాదరావు, శ్రీకాకుళం మున్సిపల్ కమిషనర్

యూరియా కోసం ప్రశ్నిస్తే కేసులా?



మాట్లాడుతున్న వెంకటరమణ

జి.సిగడాం: కూటమి ప్రభుత్వం హయాంలో బస్తా యూరియా కోసం రైతన్నలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం మంచి పద్ధతి కాదని జి.సిగడాం మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెం కటరమణ, వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్య క్షుడు డోల వెంకటరమణ అన్నారు. శుక్రవారం జి.సిగడాంలో వారు మాట్లాడుతూ ఎరువుల సరఫ రాలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తయినా యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇదే పరిస్థితి కొనసాగిస్తే పాలకులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. సమావేశం లో మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు వాన ప్రమీల, శ్రీనివాసరావు, నారాయణరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులపై పనిభారం



ఎంపీడీఓకు వినతిపత్రం అందిస్తున్న సచివాలయ ఉద్యోగులు

జి.సిగడాం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గ్రామ సచివాలయ ఉద్యో గులకు వలంటీర్ల పనులు అప్పగిస్తూ అదనపు భారం మోపుతున్నారని, సిబ్బందికి ఆత్మ గౌరవం లేకుండా ఇబ్బందిపెట్టడం సరికాదని జి.సిగడాం మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు తులసీప్రసాద్ సాహు, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పిట్టా హేమంత్ కుమార్ అన్నారు. శుక్రవారం జి.సిగడాంలో వారు మాట్లాడుతూ ప్రతి సచివాలయ ఉద్యోగి అంకితభా వంతో విధులు నిర్వహిస్తుంటే జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులు వేధింపులకు గురిచేయడం మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం ఎంపీడీఓ గుం టుముక్కల రామకృష్ణారావుకు వినతిపత్రం అంద జేశారు. సమావేశంలో మాచర్ల గోపాల్, మోహన్ గణేష్, వావిలిపల్లి మనోజ్‌కుమార్, జడ్డు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం అలవరుచుకోవాలి



విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ సత్యసాయి సంస్థల ప్రతినిధులు

శ్రీకాకుళం కల్చరల్: ప్రతిఒక్కరూ సేవాభావం అల వరుచుకోవాలని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం పాలకొండ రోడ్డులోని సత్యసాయి పెద్దమందిరం లో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిం చారు. జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు చేతుల మీదుగా 40 మంది పేద విద్యార్థులకు ఉచి తంగా నోట్ పుస్తకాలు అందించారు. హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి హేమలత సహకారంతో బాల బాలికలకు నోట్ పుస్తకాలు అందించినట్లు కన్వీనర్ మురళీకృష్ణ తెలిపారు. పేద మహిళలకు కుట్టు మిషన్ అందజేశారు. కార్యక్రమంలో బోయిన నర సింహమూర్తి, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ

శ్రీకాకుళం రూరల్: భవన నిర్మాణ కార్మికులకు ఆల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అం పోలు రోడ్డులోని నాక్ కార్యాలయంలో జరిగిన ఈ శిక్షణలో వాటర్ ప్రూఫింగ్, టైల్ అప్లికేషన్‌పై కార్మికులకు అవగాహన కల్పించారు. కార్యక్ర మంలో నాక్ సహాయ సంచాలకులు చిట్టిబాబు, కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణత ధ్యేయం



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఇంటర్ విద్య ఉన్నతాధికారులు

రణస్థలం: ఇంటర్మీడియట్ ఫలితాల్లో శతశాతం ఫలితాలు సాధించాలని ఇంటర్మీడి యట్ ప్రాంతీయ సంచాలకుడు మజ్జి ఆదినా రాయణ అన్నారు. రణస్థలం ప్రభుత్వ జూని యర్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలకు జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి రేగాన సురేష్‌కుమార్, జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి ప్రగడ దుర్గారావు హాజరయ్యారు. ఉత్తమ విద్యార్థి రేగిడి దుర్గాప్రసాద్‌ను ఘనంగా సత్కరిం చారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. కార్య క్రమంలో ప్రిన్సిపాల్ జె.విజయలక్ష్మి, అధ్యాప కులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారంలో సహనం కీలకం



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

శ్రీకాకుళం అర్బన్: వ్యాపారంలో సహనంతో మెలుగుతూ సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధం గా ఉండాలని, అప్పుడే లాభాలతో ముందుకు సాగుతామని జేసీఐ శ్రీకాకుళం సన్ రైజర్స్ అధ్యక్షుడు జేఎఫ్ఎం ప్రవీణ్ కుమార్ సిం గూరు అన్నారు. జేసీఐ వారోత్సవాలలో భాగంగా బీటూబీ ముఖాముఖి కార్యక్రమాన్ని శ్రీకాకుళంలోని ఓ హోటల్లో శుక్రవారం నిర్వ హించారు. కార్యక్రమంలో పలువురు ప్రము ఖులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు



యూరియా కోసం అధికారులను నిలదీస్తున్న సభ్యులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పిన్నింటి రజని

రణస్థలం: రైతన్నలకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సభ్యులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. రణస్థలం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పిన్నింటి రజని అధ్యక్షతన శుక్రవారం మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధి కారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. అనంతరం పలు శాఖల అధికారులు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను వెల్లడించారు. కృష్ణాపురం, యర్రవరం, వి.ఎస్.పురం పంచాయతీల్లో రైతులకు యూరియా సక్రమంగా అందడం లేదని వ్యవసాయ అధికారి డి.విజయభాస్కర్‌ను జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీటీసీ సభ్యులు కిల్లారి సూర్యనా రాయణ, మహంతి చినరామినాయుడులు నిలదీ శారు. కృష్ణాపురంలో 400 బస్తాలు యూరియా అవ సరముంటే 150 బస్తాలు పంపిస్తే ఎవరికి సరిపో తాయని ప్రశ్నించారు. యర్రవరంలో కూటమి నాయకులు చెప్పిన రైతులకే యూరియా అందించా రని, అర్హత కలిగిన రైతులను విస్మరించారని, కూటమి నాయకులు వారికి అనుకూలమైన రైతుల పాస్ పుస్తకాలు సేకరించి అధిక మొత్తంలో యూరియా అందుకున్నారని దుయ్యబట్టారు. కమ్మ సిగడాం సర్పంచ్ ప్రతినిధి సింక అప్పారావు మాట్లా డుతూ లోచర్లపాలెంలో శిథిలావస్థలో ఉన్న అంగన్ వాడీ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మిస్తామని చెప్పి ఏడాదిగా జాప్యం చేస్తున్నారని, పాత భవనం కూలిపోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఈ విషయమై గత మూడు సమావేశాల్లో ప్రస్తావిం చినా చర్యలు లేకపోవడం శోచనీయమని ఐసీడీఎస్ పీవో రూపలతను ప్రశ్నించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు పిన్నింటి సాయికుమార్ మాట్లాడుతూ వర్షాల పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో పారిశుధ్య పనులతో పాటు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాల న్నారు. సమావేశంలో తహసీల్దార్ సనపల కిరణ్‌కు మార్, ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.మార్కండేయులు, వైస్ ఎంపీపీలు రాయపురెడ్డి భుజంగరావు, మైలపల్లి కామరాజు, ఎంపీటీసీలు, సర్పంచులు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ బలోపేతానికి కృషి



పచ్చిగుళ్ల సాయిరాంను అభినందిస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: వైఎస్సార్ సీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీగా నియమితులైన పచ్చిగుళ్ల సాయిరాంను రణస్థలం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఎచ్చెర్ల మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ శుక్రవారం అభినందించారు. ఈ సంద ర్భంగా కిరణ్ మాట్లాడుతూ పార్టీలో కష్టపడినవా రికి తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ సమష్టిగా పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో రణస్థలం వైస్ ఎం పీపీ రాయపురెడ్డి భుజంగరావు, జె.ఆర్.పురం సర్పంచ్ బవిరి రమణ, నాయకులు పిన్నింటి సత్యంనాయుడు, మాజీ ఎంపీటీసీ తిరుపతిరాజు, ఉప సర్పంచ్ దన్నాన సీతారాం, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

సంతోషిమాతకు ప్రత్యేక పూజలు



శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలోని సంతోషి మాత దేవాలయంలో అమ్మవారికి శుక్రవారం అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష కుంకుమ పూజలు చేసి ప్రత్యే కంగా అలంకరణ చేశారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి



డీటీకి వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

గార: ఉద్యోగ, ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీటీ ఎఫ్–257 యూనియన్ ప్రతినిధులు శుక్రవారం డిప్యూటీ తహశీల్దార్ డి.పద్మావతికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు నిర సన కార్యక్రమాల్లో భాగంగా అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని మండల అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు గురువు గోవిందరావు, చిట్టి త్రినాథరావు తెలిపారు. పెండింగ్ డీఏలు విడుదల, సీపీయస్ రద్దు, మెమో 57 తక్షణం అమలు చేయడం వంటి డిమాండ్లు తీర్చాలన్నారు. కార్యక్రమంలో సబ్ కమిటీ మెంబర్లు బి.శేఖర్, బి.కృష్ణారావు, జి.పావ ని, ఏ.లక్ష్మీపతి, ఎం.రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

కార్మిక కర్షక పోరాటాల మార్గదర్శి సీతారాం



సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న సీఐటీయూ నాయకులు

రణస్థలం: కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి కార్మిక, కర్షక పోరాటాల మార్గదర్శి అని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మ న్నాయుడు అన్నారు. సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సందర్భంగా రణస్థలంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమ్మన్నాయుడు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై రాజీలేని యుద్ధం చేసిన పోరాట యోధుడు సీతారాం అని కొనియాడారు. వామపక్ష, లౌకిక, ప్రజాతంత్ర శక్తుల సమన్వయ రథ సారధిగా దేశ ప్రజానీకానికి చేసిన కృషి అమోఘమైనదన్నారు. కార్యక్రమంలో వెలమల రమణ, గురునాయుడు, వి.పార్వతి తదితరులు పాల్గొన్నారు.

14న అఖిలగాండ్ల తెలికుల సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న సంఘు ప్రతినిధులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): రాజ్యాధికారం కోసం అఖిల గాండ్ల తెలికుల కులస్తులంతా ఏకం కావాలని అఖిలగాండ్ల తెలికుల కుల సంక్షేమ సం ఘం జిల్లా అధ్యక్షుడు కె.ఎల్ ప్రసాద్, ప్రధాన కార్య దర్శి దాసరి జ్ఞానమూర్తి పిలుపునిచ్చారు. ఈ నెల 14న రాష్ట్రకార్యవర్గ సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం ఓ ప్రైవేటు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. 14న శ్రీకా కుళం నగరంలోని హోటల్ సన్‌రైజ్‌లో జరిగే సమా వేశానికి రాష్ట్రంలో నలుమూలల నుంచి తెలికుల కులస్తులంతా హాజరవ్వాలని కోరారు.

సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి

శ్రీకాకుళం అర్బన్: ఏ వ్యాపారాన్ని ప్రారంభిం చినా, సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని జేసీఐ శ్రీకాకుళం వ్యవస్థాపక అధ్యక్షుడు భీమ శంకరరావు అన్నారు. జేసీఐ వారోత్సవాలు సందర్భంగా నగ రంలోని విద్యాధరి డిగ్రీ కళాశాలలో వ్యాపారులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార దక్షత, విజయం సాధించడానికి అవసరమైన ఆలోచనలు, నైపు ణ్యాలు, ప్రకృతి నుంచి నేర్చుకోవాల్సిన సూత్రాలు వంటివి పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీఐ శ్రీకాకుళం మెయిన్ కార్యదర్శి తమ్మినేని ఉషారాణి, పూర్వపు అధ్యక్షురాలు మణిశర్మ, కోరాడ రమేష్, మండవల్లి రవి, ఉర్లాం.శివతేజ, స్వాతి, శ్రీలక్ష్మి, తేజస్విని, జగదీష్, జీఎన్వీ జగన్, సురేంద్ర, విటి.నాయుడు, భాగ్యలక్ష్మి, అరుణ పాల్గొన్నారు.

• కురిసింది వాన..











శ్రీకాకుళం నగరంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో వీధులు జలమయమయ్యాయి. పలుచోట్ల వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనచోదకులకు ఇబ్బందులు తప్పలేదు. – సాక్షి ఫొటోగ్రాఫర్, శ్రీకాకుళం